# విజ్ఞప్తి

ప్రబంధపరమేశ్వరుఁ డగు ఎఱ్ఱాప్రెగ్గడచే రచింపఁబడిన భారతశేష మగు హరివంశము క్రీ. శ. 1901 లో మాచేతనే ముద్రింపఁబడినది. దాని తాలూకు ప్రతులన్నియుఁ జెల్లిపోయినవెనుక తిరిగి దానిని పండితులచేఁ బరిశోధింపించి ముద్రింపవలయు నని తలఁచుచుండఁగా మా భాగ్యవశమున మహావిద్వాంసులును, శతావధానులును నగు శ్రీ వేటూరి శివరామశాస్త్రిగారు దానిని బరిష్కరించి యిచ్చుటకు దయతో నంగీకరించిరి. వారే మాకు ఎఱ్ఱాప్రెగ్గడ విరచిత మగు నృసింహపురాణమును గూడఁ బరిష్కరించిరి. బహుశ్రమకోర్చి యనేక తాళపత్ర ప్రతులను బరిశోధించి వారు నృసింహపురాణమునువలెనే యీ హరివంశమును గూడఁ జక్కఁగా నిర్దుష్టముగాఁ బ్రామాణికముగాఁ బరిష్కరించి యొసఁగిరి. గొప్ప పరిశోధన చేసి వారు వెలయించిన వెలలేని పీఠిక యీ గ్రంథమున కొక యపూర్వాలంకార మని చెప్పఁదగి యున్నది. అనితరసాధ్య మయిన యేతత్ గ్రంథపరిష్కరణభారమును వహించి మా పూనికిని సఫలము కావించిన శ్రీ వేటూరి శివరామశాస్త్రిగారికి మే మెంతయుఁ గృతజ్ఞులము.

భాషోద్ధారక, కళాప్రపూర్ణ శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారు సజీవులుగా నుండినపుడే యీ గ్రంథము పీఠిక మినహా దాదాపు పూర్తిగా ముద్రితమయినది. గ్రంథములోని కవిత్వాది విశేషములనుగూర్చి విపుల మయిన పీఠిక రచింపఁబడవలసి యుండుటచేతను, శ్రీ శాస్త్రులుగారు నిర్యాణము చెందిన తరువాత నేర్పడిన కొన్ని యితర పరిస్థితులవలనను దీనిని వెంటనే ప్రకటించుటకు వీలు లేక పోయినది. తరువాత గ్రంథప్రచురణకార్యమును జేపట్టిన శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులు ట్రస్టువారు శ్రీ శాస్త్రులుగా రసంపూర్తిగా వదలిపోయిన కార్యమును పూర్తి చేయుటకు సంకల్పించి వడివడిగా తగిన యేర్పాటులు చేసి యీ గ్రంథము నిట్లు ప్రకటించుచున్నారు.

ఎఱ్ఱన కవిత యంతయు నొకచోట నుండును గాక యని యిప్పటివఱ కుపలబ్ధము లయిన ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణములోని పద్యములను పీఠిక కనుబంధ ముగా నిందుఁ బ్రకటించితిమి. యథాపూర్వముగా నీ మహాగ్రంథము నాంధ్రమహా జను లాదరింతు రని మా విశ్వాసము. ప్రాచీనాంధ్రగ్రంథముల మఱికొన్నిటిని

సహజంబగు భక్తి గౌరవంబుతో నొప్పారుచున్నవి. సత్రా
జిత్తు భాస్వద్దివ్యంబగు మణినిగ్రహించి వచ్చినాడని చా
రులచే వినీ జూచి విస్మయంబందిన కమలనాభుని పాలికిం బో
యి "దేవా దర్శించుటకై తావచ్చుచున్నవాడు లేవనుండి
డ" యని పల్కినట్లు హరివంశకర్త చెప్పగా, పోతన "నా
రాయణ దామోదర........" అనిస్తుతించి "యాదవ
వంశవరమున నవతరించిన జగత్ప్రాణాంశవగు నిన్నుం జూ
డ నరుణుడో నీరజగర్భుడో వచ్చుచున్నాడ"ని చెప్పించెను
మఱియు జాంబవంతుండు కృష్ణుని విష్ణునిగా నెఱింగిన పి
దప హరివంశీయుఁ గృష్ణునివలన సత్రాజిత్తు మణిఁ గై
కొని "లేనిది మైఁబెట్టితి హరిశ్చైవని" హరివంశపు రచనవలెఁ
గాక "పాపాత్ముల పాపములం, బాపంగా నొప్పినట్టి ప
రమాత్ముని పై బాపముగలదని నొడివిన పాపాత్ముని బాపము
నకుఁ బారముగలదే" ఇత్యాదికముచే నాతఁడు పొందిన
పశ్చాత్తాపవర్ణనమును నీగని హరిభక్తిని వెల్లడించుచున్నవి.
భాగవత కథయందీమణి యొక బాలికకు దూరదర్శనీయకేళి
కందుకంబుగా వ్రేలఁగట్టిన దానిని హరిచూచి హరింపని
శ్చయించెననియు, హరివంశ కథయందు బిలంబు సొచ్చి
జాంబవత్పుత్రికకు ధాత్రియొనర్చు గానంబునయందు మ
హోదారంబగు నీరత్నవృత్తాంతమును విని లోనికిం జనెనని
యు నున్నది. మఱియు హరివంశమున మణికై శతధన్వుని
వధవ్యర్థంబయ్యెననన్న కృష్ణుని పలుకు బలరామునకు శంకా
స్పదంబగుటచే నాతఁడు నిష్ఠురోక్తులువలికి యేకాకియై మి
థిలకుఁ జనెనని చెప్పఁబడియుండ, భాగవతంబుననిది శంకా
కారణముగా సూచింపఁబడక, శతధన్వుని వధ మిథిలా స

విషయమునకై జరిగినట్లును కృష్ణుని యనుమతినీరాఁడనీ బలరాముఁడు మిథిలకేగినట్లును గన్పట్టుచున్నది. హరివంశమున జాంబవంతుఁడు నిరాహారత్వముచేఁ గృశించెనని, బహుబల సంపత్తి హరి శ్రేష్ఠుంబువలనను బహిర్గతుండుకాఁగా, కృష్ణుఁడు సత్యాహానింబొందక గొప్పటి యుపయుండుటకుఁ గారణంబుగా, ద్వారకను నిలచిన యాదవులు ఇరువదియెనిమిది వసంతములు గాచికొనియుండి ఏవసు మగిడిపోయి కృష్ణుండు నిర్జింపఁబడియెనని చెప్పఁగా "శోకించి చుట్టములు పరలోక విధులు నడుప నిర్యాణోపత విహితానేక తిలపిండదానములా కృష్ణునకట నొసర్చె నాప్యాయనమున్" అని చెప్పబడినది ఇదికృష్ణుని సహజంబగు నప్రాకృత వీర్యాంగానకను మహానుభావత్వమునకును భంగము కలిగించునని తలంపునఁగాఁబలయును భాగవతమునఁ జండికా వృత్తాంతమొకటి కూర్పబడినది. హరివెంటవచ్చినవారు బిలంబువాకిటం బన్నిండుదినంబులు గాచి వేసరి తమ పురంబునకుం జనగా నచ్చట దేవకీవసుదేవులు మొదలగువారు కృష్ణుండు రామికి మిగుల శోకించి పౌరులతోడ దుర్గను గొలువఁగా నాచండిక "బాలామణితో మణితో హేలాగతి వచ్చునంబుజేక్షణుఁడనుచున" బలికి యూరటగల్పించెనట.

భాషాంతరీకరణ విషయమున నేమి శైలీవిషయమున నేమి యెఱ్ఱాప్రెగ్గడ "అబ్జసనకల్పులగు నన్నయ తిక్కనార్యుల నడుగొదలంచి" నన్నయభట్ట తిక్కకవీంద్రాధులకెక్కి, నభక్తిఁ జెంతిపవన్" వారు చూపినత్రోవయే పావనంబంచు నెంచి దానినే యనుసరించెను. నన్నయ తిక్కనార్యులిద్దఱు నాంధ్రవాణి నుద్ధరించిన మహాకవులే గాని తదు

వ. శిబి యను మహాభాగుండును వేల్పులం బాలించె కావ్యుండును బృథుండు నగ్నియు జహ్నుండును ధాతయుఁ [1]గపివంతుండును బవనుండును ననువారు సప్తర్షిభావంబులు వడసిరి జ్యోతియుఁ దపస్వ్యుండును సుతపుండును దపోమూలుండును దపోధనుండును దపోరతియుఁ దన్వియు నకల్మాషుండును బరంతపుండును నను మనుతనూజులు పదుగురు రాజులైరి పంచమమనువయిన రైవతు కాలంబునం గలవారల వినిపించెద. 156

తే. విను సుమేధసు లనఁగ భూతనయులనఁగ, వయసతోడ వైకుంఠులు స్వామిభోగు
లనఁగ నాలుగుగణములై రమరులమర, విభుఁడుగాంచెఁ బరాత్మున్ విభుఁడనంగ.

వ. వేదబాహుండును విన్ద్రుండును వేదశిరుండును హిరణ్యరోముండును పర్జన్యుండును దూర్ధ్వబాహుండును ననువారు సప్తమునులైరి ధృతిమంతుం డవ్యయుండు తత్త్వదర్శి [2]నిరుత్సుకు ...కుండు ప్రకాశుండును సర్వ...హుండు [3]సత్యవాను కృతియు రైవతు ...రు ననుమనుప్రభువులు భూప్రభువులైరి చాక్షుషుండాఱవ మనువు తత్కాలంబున. 158

తే. ఆప్యులు [4]ప్రభూతులనభ...వ...వులు, నవఁగ లేఖులు నాఁ వేల్పులైదుగణము
లైరి వేల్పుల నేలె శతాధ్వరక్రి, యాసమర్థుండు మనోజవుం డ... 159

వ. అంగిరసుపుత్రు ...లై వెలసిరి మనువంశము ...ప్రభృతు లుర్వి పాలించిరి సప్తమం బగు వైవస్వతమన్వంతరం బిప్పుడు ప్రవర్తిల్లెడు నిందు వసురుద్రాదిత్యమరుద్విశ్వే[5]సాధ్యాశ్వినులనఁ దనరు వేల్పులు గణంబు [6]లూర్జస్వి యనువాఁడు దేవేంద్రుండు కశ్యపాత్రివిశ్వామిత్రగౌతమభరద్వాజ జమదగ్నివసిష్ఠులు సప్తమునులు మనుజాతు లయిన ఇక్ష్వాకుప్రముఖులు మహీ[7]శు లయి నిజవంశంబులు ధరణిం బ్రతిష్ఠించిరి. 160

క. మనువులు నమరులు నింద్రులు, మునులును నిజనిహితకాలములు గడచిన వోలఁగం
జనఁగా నన్యులు వెసఁ గై, కొని నిలుతురు తత్పదము లకుంఠి[8]తగతిమన్. 161

వైశంపాయనుఁడు జనమేజయునకు ననాగతమన్వంతరముల జెప్పుట

క. వీరెల్లను సమయమహిమఁ, గారంబులు నిర్వహించి కడచట నాత్మో
ద్ధారక పగు బోధము గని, చేరుదు రెంతయును ... భవమున్. 162

వ. అతీత... మన్వంతరంబు లెఱిఁగించితి ఇంక మీఁద సూర్యసుతుండు సావర్ణుం డష్టమ మనువ్వై యొప్పు నాకాలంబున సుతపస్సువాభవముఖ్యులను వేల్పులు మూఁడుగణంబు లయ్యెదరు బలిదైత్యుండు దివిజాధిపత్యంబుఁ బడయు బరశురాముండు పారాశర్యుండు ఋష్యశృంగుండు గృపాచార్యుం డశ్వత్థామ

[1]. కపిధానుండు; కపీవరుండు. 2. నిరుత్సుకుం. 3. సత్యవంతుండు కపియుం. 4. ప్రసూత ఋతులనఁ. 5. దేవసాధ్యా. 6. ఊర్జస్వి. 7. పతులయి. 8. గతిగన్.

[1]దీప్తిమంతుండును గాలవుండును నీయేడ్వురు మహామునిపదంబున[2] వెలుంగుదురు పరీహానుండును తురీవానుండును సుమ్మతుండును ధృతిమంతుండును వసుండును వరిష్ణుండును నాధుండును ధృష్ణుండును వాసుండును సుపరీషుండును వృష్ణి సుమతి మొదలుగా మనుత నయులు మనుజవిభులుగాం గలరు కాఁజేయు దక్షదౌహిత్రులు నలువురు మేరు సవర్ణులయి సావర్ణ్యులనం బరగి మేరుకనకశైలంబుతటంబునం దపోనిష్ఠనున్న వారు రుచిప్రజాపతిపుత్త్రుండగు రౌచ్యుండును భూతిసంభవుండగు భౌత్యుండునుగా ననాగతమనువు [3]లేడ్వురు వీరలయందును సురలు సురేంద్రులు మునులును మనుపుత్రులును వేఱువేఱ పురాణంబులం బరికీర్తితు లయి యుండుదురు. 163

సీ. యుగచతుష్టయమును నొక్కటియై యేకసప్తతివారములు [4]సనియె నేని
మన్వంతరం బగు మన్వంతరంబున సలిలప్లవం బగు సలిలసంప్ల
వావసానము సృష్టి యంచితచతు రూపరచిని యుగసహస్రంబు దెగిన
నబ్జాసనునకు దినాత్యయం బౌవు నప్పుడె సర్వభూతబృందములు నొక్క-
తే. పెట్ట యూడిక్కి తప్తరశ్ములు వెల్లంబ్రేలు, నట్టిబెడిదంబునకు నోర్వ కమరవరులు
మునులు నజోడు మున్నుగమహామూర్తివిష్ణునుపరి దేశంబుసొత్తురు బ్రదుకుగోరి.

వ. ఇప్పుడు చెప్పంబడ్డ యీ ప్రపంచవర్తనం బంతయుం గల్పంబులీలలం దెల్లను సాధారణం బైనవిధంబు నీ వడిగినయఖిలమన్వంతరంబులు సంక్షేపరూపంబున నీ కెఱింగించితి నేదియు [5]విస్తరకథనంబు వర్షశతంబునకైన నశక్యవిధానం బని యుపన్యసించి వైశంపాయనుం డన్నరనాథునకు మఱియు ని ట్లనియె. 165

తరువోజ. ఈ వివస్వమునుసృజియించుంగర్తయీశ్వరుండాద్యుండహేతుండకురుండు గోవిందుండనఘుయేకులముసంధాత్మగోచరుండునుమయ్యంగుపలయంబలర నావృష్ణిభూవరాన్వయము గీర్తించునిష్టయియాకథనంబునం దేను చెప్ప వైవస్వతుండిప్రవర్తిల్లుమనుప్రవంశంబు వినుము భవ్యముగాన తొలుత. 166

క. తనహృదయేశ్వరుం గశ్యపు, సఖరూపప్రీతిం గోరి యనుదితి మతనిపా
వనతేజంబునం బొలిచె, ఘనతనుం జూలుగ సహస్రధాము మహాత్మున్. 167

క. ఆచందంబున నుండి ని, రోచనుం డాత్మయపెగ్గ రుచిం దల్లితనూ
గోచరకాంతి యఖిలమును, వే చెన్నఱం జేసెం జిత్రవిభవస్ఫూర్తిన్. 168

వ. కశ్యపసంయమియు నయ్యదితియుం జూచి యవ్విధం బెఱుంగమిం జేసి నీయుదరంబులోని[6]గర్భాండంబు మృతంబు గావలె నని పలికె నది గారణంబుగా మార్తాండుం డనుపేర నుదయించి యాదిత్యుం డత్యుగ్రతేజంబున జగత్త్రయంబునకు నధికసంతాపంబు సేయుచుండె నతనికిం ద్వష్టతనూజుకు సంజ్ఞాదేవి దేవియై యసాధారణం బగుసౌకుమార్యంబు గలయది గావున. 169

1. దీప్త. 2. పదవి. 3. లాద్యులు. 4. సనిన యని, సనినమనువు. నంతరం బయిదు మన్వంతరాంతరమున. 5. కథావిస్తరంబు 6. 'నఖల్వయం మృతోండస్థ ఇతి...' ౧-౯-౫ పాఠాంతరములు చూ.

యుఁవిధం బెంచుక గల్గె నేని వీను పిత్రోపాయసంధాయినై
భువనాభ్యర్చిత యుండుమంచు [1]ముల నోష్పుల్ గొత్తు నీమూర్తికిన్. 190

చ. అనుటయు నవ్విధంబునకు నంబుజబాంధవుఁ డియ్యకొన్న గా
తనిపటుదీప్తిమండలి మొదంబున నుగ్రమునం బెముల్చి తే
జునియతిఁ [2]దచ్చెఁ జిత్రకృతిధుర్యుఁడు … జగత్ప్రవర్తన
ధనుఁడు సురేంద్రవర్ధకి యుదంచితతేజము ద్రెస్సి రాలఁగన్. 191

వ. ఇట్లు కిరణంబు లెల్ల [3]సురిగి తుల్లి విన్ననైనం [4]గాంతియూత్ర పేహంగ్రై … ద్విని కాంతుండు నిజకాంత యున్నరూపంబు యోగదృష్టింబునం గని తానును దురంగమూర్తియై యచ్చటికరిగి … [5]నస్య … ముస్త్వపు డనుతలంపునఁ బిఱుఁదు దాఁచి ముఖంబునం బిఱుఁదు నాసాపుటంబులు మోచిన [6]నాసత్యులు పుట్టిరి తదనంతరంబ. 192

శా. ఆరూపంబటు వాసి నైజతను సంప్రాప్తిం గైకొనంగఁ [7]తే
జోరాగంబున [8]నవ్వెలంది నిజనాథుం గాంచి …
కారం బేర్పడ నిల్చె నయ్యిరువుకుం గామోపభోగక్రియా
ధౌరేయం బగునుజ్జ్వలోత్సవమునన్ ధన్యాత్ములై రెంతయున్. 193

వ. ఆవివస్వంతుండు తనయగ్రపుత్త్రుం డగు వైవస్వతునకు సప్తమమన్వంతరాధిపత్యం బొసంగె యముండు నిజధర్మవివర్ధనంబున ధర్మరాజను విఖ్యాతియు మహత్త్వంబునుం గనియె సావర్ణుండు … సంబు భజియింపం గలవాఁడై మేరుశిఖరంబునందు గరిష్ఠ యగు తపోనిష్ఠ [9]వసియించి యుండె శనైశ్చరుండును గ్రహపదవిం బ్రవిష్టుండై నిలిచె [10]యమున సుహాసిన్యై లోకపావనమూర్తిం బ్రవర్తిల్లె … [11]ప్రదీపకరం బగు నపత్యంబులుం బడసె నాసత్యులు … వైద్యులై యనవద్యవిద్యాగరిమంబునం బెంపొందిరి బృహద్వాక శిల్పియు ననల్పం బగుతపనతేజోరజఃపుంజంబున నజానకు సత్రుతమానవదానవంబును దానవధ్వంసికిఁ బ్రశంసనీయవిక్రమం బగుచక్రంబును ఫాలలోచనునకు నాభీలం బగుశూలంబును రచియించె నిట్లు కీర్తితంబైన. 194

క. ఈదేవజన్మకథ నత్యాదరమున వినినఁ బ్రీతులై చదివిన స
మ్మోదంబున వ్రాసిన లక్ష్మీదీర్ఘాయువులు సుతసమృద్ధియుఁ గలుగున్. 195

క. అని జనమేజయవిభునకు, మునివైశంపాయనుం డమును పరిపాటిన్
వినుపించినకథ యంతయు, ననుపమచారిత్ర యన్నమాంబాపుత్త్రా. 196

---

1. మిల నోష్పుం జేయ. 2. ద్రచ్చె. 3. నుఱవు. 4. శాంతి. 5. నది. 6. దస్రులు. 7. తేజో. 8. బొందికాంతయు నిదేశుఁ. 9. నధిష్ఠించి. 10. నయ్యమున. 11. ప్రదీపకులగు.

జనియెం న్మానసతీరభూమిఁ దప మాశ్చర్యంబుగాఁ జేసెఁ జే
ర్చిన కోర్కుల్ గడియంగనీని హృదయస్థేమంబు సంధిల్లఁగన్. 202

వ. ఆ రాజతపస్వి యట్లుండియు నప్పక్ష్యపత్త్రుల యోగనిష్ఠ నాలోకించి జన్మాంతరంబున వీనిలో నొక్కటికిఁ బుత్త్రుండ నై యోగసిద్ధి వడయుదు నని సంకల్పంబు సేసెఁ బరమతపోవిభ్రాజుం డైన యా విభ్రాజువలన భ్రాజిల్లుటం జేసి యక్కాననంబు వైభ్రాజంబు నాఁ బరఁగె నక్కొలనికి వైభ్రాజం బను నామాంతరంబు గలిగె నయ్యేడ్వురు పక్షులయందు మున్ను యోగభ్రష్టుం డైన స్వతంత్రుం డనువాఁడు బ్రహ్మదత్తుం డై పుట్టెఁ జిత్రదర్శనసునేత్రులు విప్రులై జనియించి బాభ్రవ్యకండరీకు లను పేళ్ల నతనికి మిత్త్రత్వంబు నొంది నమ్ముగ్వురుఁ గృతాధ్యయనులును నఖిలకళాధికులు నయ్యును బూర్వజన్మంబు లెఱుంగనీని యజ్ఞానంబులు దినంబునం బొదువ వర్తిల్లుచుండి రందు. 203

సీ. బ్రహ్మదత్తునకు బాభ్రవ్యుఁ డా[1]చార్యకం బొనరించు నధ్వర్యుఁడును సమస్త
కర్మసఖుండు నై కండరీకుండు శ్రుతిద్వయపారగుండు ప్రసిద్ధతఁ జరించు
నెమ్మెయి నెనసి యనేకవాంఛానురూపంబు లగు దివ్యభోగములు దమకుఁ
జొబ్బనపాఱు లై సొగయింప నానంద నను వాని గొడుకు రాజ్యాభిషిక్తుఁ

తే. జేసి యోగాత్ముఁ డై నిత్యసిద్ధి వడసె, రాజసుతుఁ డను దేవలప్రభవ యైన
చెలువ సన్మతిఁ బెండ్లి యై చిరగృహస్థ, ధర్మ మొప్పంగ రాజ్యతంత్రంబు నడపె.

వ. తక్కిన నలువురు పక్షులు గాంపిల్య[2]నగరంబునందు యొక్క శ్రోత్రియునకుఁ బుత్త్రు లై పుట్టి జాతిస్మరత్వం బెడత్రెవ్వక వేదవేదాంగవిజ్ఞానంబును బరమార్థవేదితయు ననవరత పరమయోగధ్యానాసక్తియునుం గలిగి ధృతిమంతుండు సుమనుండు విద్వాంసుండును తత్త్వదర్శియు నను నభిధానంబులం బ్రసిద్ధు లై యుండలు [3]నేకమతం బగు సంకేతంబున. 205

మ. భవనంబుం బెడఁబాసి సిద్ధపదవీప్రస్థానముం జేయుపాం
టి వినమ్రాంగకు లై మహాత్ముఁ డగు తండ్రిన్ వీడ్కొనం బోవ న
య్యవనీదేవుఁడు వారిఁ జూచి యకటా యాత్మోద్భవుల్ నల్వురం
బ్రవరాచారులఁ గంటి మంచి నని హర్షం బొంది యే నున్నెడన్. 206

ఉ. పుట్టినఁ గోలె నావలనఁ బొందిన పేదఱికంబు మాన్ప కీ
పుట్టువు మీకు ధన్యముగఁ బూజితుఁ గా ననుఁ జేయ కెంతయున్
దట్టపునంగ విద్యయు వినీతతయున్ వెలయింప కిమ్మెయిన్
గట్టిడిపూన్కి నిల్లు వెడలంగఁ దగునే సుతులార యిత్తఱిన్. 207

క. అనుటయు వా రిట్లని రిం, తన నేఁటికి నేము నీకు నఖిలంబు నొన
ర్చనవారము యొక్క వెంట, వినుము నీ దారిద్ర్యదోషవిధురంబునకున్. 208

---

1. చార్యక మొనరించు. 2. పురంబు. 3. నేకసమయం బగు.

శా. నీపార్శ్వంబుల నెప్పుడుం దగిలి సస్నేహాత్ములై యామునీ
గోపాలుర్ గడుపుణ్యకృత్తులు భవద్గోపాలనైకాస్పదం
బై పాటింపఁగ నొప్పునివ్వనము భవ్యం బవ్యయానంద యీ
గోపస్త్రీల్ భవదీయఖేలనకళాగుప్తల్ [1]కృతార్థాత్మికల్. 200

సీ. నినుఁ దనూభవునిఁగాఁ గనినయాదవుఁడును భోజకన్యయుఁ గులభూషణములు
మాతాపితృత్వాభిమానులై నీదెసఁ [2]గరఁగు గోపుఁడు గోపికయు [3]సుకృతులు
నీకు నుత్తంసమై నెఱసినయాబర్హిబర్హదామము లోకపావనంబు
నీకేలఁ దగిలి శ్రీనిత్యమై తనరు నివ్వేణువు త్రైలోక్యవినుతిపదము

తే. నీయురంబునఁ గ్రాలునిన్నిబిడవిపిన
పుష్పమాలిక కృతకృత్య భువనవంద్య
వేయు నేఁటికి మము నీవు విశ్వరూప
నేఁటినుండి నీవారిఁగా నెమ్మిఁ జూడు. 201

క. అని పలికి తాపసోత్తము, లనుకంపాస్తిమితచిత్తుఁ డై నవ్వుచు న
వ్వనజాక్షుఁడు తమునర్థిం, గనుఁగొన [4]వీడుకొని చనిరి కామితసరణిన్. 202

వ. అని వైశంపాయనసంకీర్తితంబు లైనకృష్ణసంక్రీడనంబు లసంక్లిష్టవిస్పష్టంబు
లగువాక్యంబులం గ్రమంబున. 203

ఉ. త్యాజితశత్రుగర్వ వసుయాజితభూమిసుపర్వ నిత్యసం
యోజితసత్యధర్మ వినయోర్జితశర్మ సమిద్ధవైభవ
భ్రాజితభవ్యగేహ యపరాజితబాహ యశశ్శశాంకనీ
రాజితలోకమండల విరాజితధీస్థితనాకమండలా. 204

క. [5]అమరభరణనారాయణ, యమలచరిత్రైక[6]రుచిపరాయణ[7]శ్రవణ
క్రమశీలితనారాయణ, సముదమహోద్దామసైన్య సంతతధన్యా. 205

మాలిని. దమితవిమతగర్వా దారితారాతిదుర్గా
భ్రమితవినుతకీర్తీ ప్రాజ్ఞచేతోనువర్తీ
రమితయువతిచిత్తా రక్షితానాదివృత్తా
శమితసకలదోషా సౌమ్యసంపాదివేషా. 206

గద్యము. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానంద సౌందర్య ధుర్య శ్రీసూర్యసుకవిసంభవ శంభుదాసలక్షణాభిధేయ యెఱ్ఱయ నామధేయప్రణీతం బయిన హరివంశంబునం బూర్వభాగంబునందు షష్ఠాశ్వాసము.

---

1. కృతార్థాత్మకల్. (పూ. ము.) 2. గల్గు. 3. నసురులు. 4. వీడ్కొలుపఁజనిరి.
5. మిత. 6. నుతి. 7. పటువిక్రమ.

దాముని మేనమామసుతుఁ దత్పరతం దనకూర్చు నెచ్చెలిం
బ్రేమ మెలర్పఁ గూడి పెఱవ్రేలు ననేకులు గూడియాడఁగన్. 91

వ. అనేకక్రీడాసక్తులై భాండీరవటప్రాంతంబునం దొల్లింటియట్ల కదుపుల మేయ వెలిచి తమయిచ్ఛల వినోదించుసమయంబునం బ్రలంబుం డనుదానవుం డయ్యాదు కుమారుల కపకారం బొనర్ప నెడగువేచి గోపరూపంబున గోపకుమారుల లోనం గలసి యుండ నయ్యెందఱు హరిణాక్రీడనం బనునాటకుం దొడంగి రెండు సంగడంబులై శ్రీకృష్ణుండును శ్రీదాముండును బెన్నుద్దులుగాఁ దక్కినవారునుం దమలోన వొరయుభంగి దోయిగట్టిరి ప్రలంబుండును బలదేవుతోడి జోడయ్యె నివ్విధంబున. 92

క. భాండీరవటము కరిగా, నొండొరులం గడవఁ బేర్చి యొక్కట హరిణో
[1]చ్చండప్లుతగతి దాఁటుచుఁ, జండరభసమునఁ గడంగి సరి[2]నరుగంగాన్. 93

వ. అయ్యుదారఖేలనంబునం గృష్ణపక్షంబువార లెల్లను జయంబునొందిరి శ్రీదాము దిక్కువారు పరాజితులై రిట్లు గెలిచినవారి నోటువడినవారు తమతమయఱక లెక్కించుకొని కరిదాఁక మోవవలయుట నవ్విధం బొనర్చునప్పుడు. 94

క. బలభద్రుం దనమఱకటఁ, బ్రలంబుఁ డిడికొని బలంబు భాసిల్లఁగ న
వ్వలకుఁ గొనిపోవువాఁడై, యలఘుస్ఫురణమున నరిగియరిగి మదమునన్. 95

తే. పగతుఁ డిట్టులు లెస్స లోఁబడియె వీనిఁ
బ్రిదిలిపోనీక యింకఁ జంపెద రయమున
ననుచుఁ దనరాక్షసాకార మమరఁ జూపి
రాహు వమృతాంశుఁ గొనుప్రకారమునఁ గొనుచు. 96

వ. అంబరపథంబునం జనం దొడంగినం గని విస్మితుండై యక్కుమారుం డెయ్యది యుం జేయ వెరవుసాలక మరలి చూచి దామోదరుం బిలిచి. 97

ఆ. కృష్ణకృష్ణ వీఁడె క్రించరక్కసుఁ డొక్కఁ, డనఁగ గోపమూర్తి నరుగుదెంచి
వందనమున నన్ను వదలక యిటువట్టి, యఱక చదలఁ బఱచుచున్నవాఁడు. 98

క. ఏమియుపాయంబున నే, నీమాయపుఁబుద్ధి వెస జయించి తొలఁగుదుఁ
నీమత మొనరించెద వే, వే మతిమంతుఁడవు సెప్పుము వెరవు తెలియఁగాన్. 99

వ. అనిన నమ్మహాభాగుం డమ్మహాత్మున కిట్లనియె. 100

సీ. నిన్ను నీవెఱుఁగవు మిన్నక మానుషాకృతి నిట్లు సెందినకతన నొకఁడు
దలఁపక యిబ్బంగిఁ బలికెదు గగనంబు శిరము పాతాళంబు చరణతలము
వాయువు శ్వాసంబు వహ్ని యాననము విశ్వాధారుఁడవు నీకు నంత మెందు
లేకున్కిఁ బరగితి లోకంబునం దనంతాభిధానంబున నఖిలవంద్య

తే. వేనవేలు మస్తకములు వేనవేలు, కన్నులును వేనవేల్నాలుకలును గలుగు

---

1. చ్చండగతి దాఁటుచుం గడు. 2. నేయంగన్.

వ. అని యక్రూరుం డనేకప్రకారంబులం జెప్పిన వాక్యంబుల యభిప్రాయం బంతయు నెఱింగి కృష్ణుండు తత్సందర్శనంబునకు సముత్సుకుం డయ్యె నంత గోపాలాదులు నారాజునకు నర్ఘ్యంబుఁ బెట్టువలయు ననప్పనంబులం బాఁడియావులు నెనుములుం బోగులుం గోడెలు నజాకప్రముఖంబులుం గొని క్షీరసంబులు సాలం గూర్చుకొని వేగుజాముగలుగం బయనంబయి కదలిరి తదనంతరంబ. 161

తే. తీపు మిగులు నక్రూరు సల్లాపములకు, నుల్లసంగాని ప్రేమ యుల్లసిల్లె
నట్టి ప్రియమందుచున్నదై త్వాంతకుసకు, నతిగాఢస్వభావ విముహూర్తాభయగుచు.

క. రజని తనుఁబాసి పోకుఁ, బ్రజనితభయ తాపభరపరిభావితవైవ
ర్ణ్యజితాత్ముఁ డయ్యె నితఁ డన, రజనికరుఁడు దోఁచె గుంపరంపర గొల్లన్. 162

క. కలయఁ గడివోయి గుంటుం, జలితముగా రాలె నాకసం బసమ్రానం
గలపువ్వులనఁగ డారక, ములు గానఁగరాక మాఁడెఁ బోయెం బరిద్రోన్. 163

తే. వెరవుతోఁగ వేఁకువ యను వెజ్జు కూర్చు, దిక్కుకొం పనుమందున దేర్చె నొక్క
తిమిరకాలాహివిషమూర్ఛనముల ననఁగఁ, దెలిసె నెత్తమ్ములొప్పులు వెలుగొనంగ.

క. గోవర్ధననిర్ఝరములు, పై వేమఱు పుడిసి గోపవర్హమయూరం
బావలి గపల్చుచును ప్రాం, దావనపవనము మెలంగెఁ దద్వ్రజ మలరన్. 165

చ. ప్రమదము లుల్లసిల్లఁ దనుసారఁగ నిద్రలు వోయి కల్మషుం
గమియు నెమర్చి మేఁతలుగఁ గాఁ బొరిఁ బెండలు వెట్టి లేచి వ
త్సములఁ గలంచి పంచితలి చన్నులు చేపఁగ బెంపుతో
గోమములఁ గాఁ జాపవాలు కృశుల గోవులు చెన్నువహించె మందలన్. 166

తే. పసులలోనన దొరువు శెప్పులఁ బసండి, మేలుకని గొబ్బు బిదుకఁగ మెలఁగు గోష్ఠ
పసుల మెత్తనికడఁకఁ ప్రభాతమునకుఁ, దానతోడ నయ్యె వ్రజమహోత్సవ మొనర్చె.

సీ. కరమూలములు బిగి గడలొత్తి వల్లకు చొప్పాంత కాంతుల నొత్తరింపఁ
దూఁగాడు హారసముల్క దీప్తి వెలవెల్ల నగు దీపకంచులను నతకరింపఁ
జెదరు కుంతలముల నుమపాల నంటించి చెమట సామ్మోహములఁ జెలువు వెంప
మంథనధ్వనులకు మారొక్కని కమనీయకంకణచలననిక్వణము లెసఁగఁ

తే. గౌను లురియంగఁ బిఱుఁదులుఁ గదలి మేఖ, లావళులఁ గదలింప నేత్రాంశు లలరఁ
బెరువు ద్రచ్చుచు వేకువఁ బ్రేమమిగుల, బాడి రజ్జాకు గోపాలభామ లెలమి.

క. కాళిందీసారసఘన, కోలాహల మద్రిధరునకును శుభయాత్రా
కాల మెఱిఁగించె నమ్మిళి, తాళోలరథాంగమిథునవార్షి స్వనములన్. 169

వ. అంత. 170

క. కంసాసురనిరోధి, ధ్వంసమునకుఁ బోవు కృష్ణు దర్శించుటకా
శంసఁ జనుగెంచె ననఁగా, హంసుఁడు ప్రాక్పర్వతంబునం దుదయించెన్. 171

తే. శక్తి గలవాఁడు గావున శక్తి సేర, వచ్చినందాఁక సుస్థిరత్వమునఁ జూచి
చేర రానిచ్చి యుగ్రహుంకారమునన, నిలిపె నమరు లెల్ల నయ్యలఘుయశుఁడు.

క. అంత నిలువక శుటీయును, నంతకవక్త్రానుకారి యగు చక్ర మతం
డెంతయు వెస గుహుపై ని, శ్చింతత వైచుటకుఁ జక్కఁ జేత నమర్చెన్. 170

సీ. ఆసమయమున మహాదేవుపనుపున పార్వతీచైతన్యభాగ మైన
లంబాభిధానలీలామూర్తి గాంచనాభరణదీధితు లెందుఁ బ్రజ్వరిల్ల
దిగ్వ్యాపయై వచ్చి దేవసేనానికి నడ్డమై నిలువంగ నచ్యుతుండు
గని శీఘ్రమున దృష్టి గ్రమ్మఱించి యిటుల నిశ్చితకార్యంబు నీవు చెఱిచి

ఆ. తకట తొలఁగు తొలఁగుమట్లుగాకున్న వి, శాఖుఁ గొనుచుఁ బాసి చనుము వేగ
మేను జక్ర ముడిపి యిదె యూరకుండితి, ననిన సంతసిల్లి యవ్వధూటి. 171

వ. అమ్మహాప్రభావ పలికినట్లు చేసె నట్లు మహాసేనుండు ప్రశాంతుం డగుటయు
మాఱు లేక మలయు మాధవుం గనుఁగొని బాణుండు. 172

మ. కలవారెల్లను దక్కిరిక్కలన నొక్కండుం దుదిం జిక్కితిన్
బలియుండై పగతుండు గ్రాలెడుఁ బటుప్రారంభఘోరంబుగాఁ
గలహం బీతనితోడఁ జేయుటయు తక్కం గర్జ మొం డెద్ది బా
హులకుం గోరినపండు విప్పుడు గదా యొప్పెం బ్రియం బేర్పడన్. 173

క. దైతేయవంశ మంతయుఁ, బ్రీతిం బొదలంగ నఖిలబృందారకులుం
జేతోవృత్తంబుల న, త్యాతురులై యొదుఁగ నడరి యహితుల నోర్తున్. 174

వ. ఇదియ నిశ్చయం బని తలంచి సేనాచరులం బిలిచి తన యుత్సాహం బెఱింగించి.

క. చిందంబులు మ్రోయించి య, మందగమనమున రథంబు మధురిపుదెసకున్
గ్రందుగఁ బఱపించి విశిఖ, సందోహం బఖిలదిశల సంఛాదింపన్. 176

వ. కదిసి యవ్వీరవర్యున కభిముఖుం డై యి ట్లనియె. 177

క. ఇందాఁక నీ వొనర్చిన, దొంపడిపని మెచ్చ నేనుఁ దొడరి నపుడు లా
వుం దాల్మియుఁ జూపి కదా, యెందుఁ బోగడు గనుట నిలువు మించుక యాజిన్.

మ. కనకచ్ఛాయఁ దలిర్చువృక్షములు నిక్కంబున్ విలోకించితే
యనుమానింపక కాలచోదితుఁడ వై యస్మద్విరోధం బెడం
బనిగా వచ్చితి బేల యింక మగుడన్ బంధువ్రజంబుం బురిన్
గను మే లొందెదవేని నిష్ఫలభుజాగర్వుండఁ గానే తుదిన్. 179

చ. ఎనిమిదికేళ్ల వాఁడ వని నెక్కటి వేయుభుజంబులం దన
ర్చిననుఁ జేరఁగా వశమె చిత్రము నాదగు దోస్సహస్రకం
బున నిను నుక్కనం దొడరి పోరునెడన్ బహుకోటిసంఖ్య లై
యొనరెడుఁ జూడు మెప్డు వివిధోజ్జ్వలహేతివిహారభంగులన్. 180

1- 50 ప్రోవు=కూటము, కుటుంబము.—'కురువంశమును యదువంశమును ఒక్క ప్రోవ.'—'ఏకశ్చైవ మతో రాశిర్ వృష్ణయః పాండవా స్తథా.' హరి—౧-౧-౧౨ 'రాశిః=కుటుంబః కూటసముదాయ ఇతివా' అని నీలకంఠుడు ఒక రాశిగావారు.' గుంపు ఒక గుంపులోనివారు అని. ల.

* 9-215 ప్రోవు = ప్రోగు, సముదాయము.

* 7- 70 ప్రోదిచేయు = పుష్టిచేయు

1-145 ప్లక్షము = రావి. అశ్వత్థము.

8- 30 బడి = వెంట, గోవులబడి = ఆవుల వెంబడి.

6- 84 బడియ = చిన్నదుడ్డుఁగఱ్ఱ

7-151 బడిసి వైచు = దిగఁదీసి వేయు

* 8- 53 బడుగు = వ్యర్థుఁడు

. 7-171 బమ్మెరపోవు = భ్రమపడు

* 1-162 బరవసము = ధైర్యము

* 8- 5 బరి = బరిగోల = ఏనుఁగు ప్రక్కలు పొడిచి బెదిరించుటకై అర్ధచంద్రాకారముగా ఉక్కుతోఁ జేసిన అలుగుగల వేణుదండము లేక బాణము.

* 3-163 బలసి యుండు = నిండి యుండు.

4- 27 బామరి = దుఃఖించి.

4- 29 }
* 2- 3 } బాము = దుఃఖము, జన్మము, కష్టము.

5-189 }
* 7-212 } బారి = గండము.

* 8- 43 బారి=ఎదుటి ప్రదేశము

*10- 37 బారివిల్లు = పెద్దవిల్లు

8- 43 బారి సమరు = చంపు

5 208 బావుకొను = చేతిగిండ నెత్తి నోట పిడుకొను

* 7-237 బింకము = దిట్టతనము

* 7-230 బిమ్మిటి = వివశము. ఇట 'విమ్మట' అనియు ఉండనగును. మనోవ్యథ అని అర్థము. చూ. కర్ణ. ౧-౭.

9-111 బిరుదు = శూరుఁడు. ప్రతిజ్ఞను నిలుపు కొను వాఁడు.

-160 బీఱువడు = వ్యర్థమగు.

7-189 బీఱెండ = పెద్ద ఎండ. బీఱ జడలు, బీఱనరాలు అని ప్రయోగములు కానిపించుట వలన బీఱ+ఎండ. అని వ్యుత్పత్తి

3-132 బుజ్జవము = ఉపలాలనము.

9- 49 బెగ్గలికము = భీతి

* 6-149 బెట్టు-కలఁచి = మిగుల కలఁగఁ జేసి

* 7- 96 బెరయించి=కలిసి పోవునటులు చేసి

2- 23 బెరయు = వెలయు, వ్యాపించు

1-180 బెలయు = వెలయు, వ్యాపించు.

* 4- 83 బేలుఁదనము = మోసపోవు వాని ధర్మము. అమాయికత్వము.

* 7-233 బొబ్బ వొడుచు = బొబ్బపెట్టు, గర్జించు

* 7- 95 బోఁటులు = ఆఁడువారు

* 9- 43 బోడ తనము = ముండిత్వము

2-171 బ్రతుకుడు = బ్రతుకుట

6-136 బ్రమరి వాఱు=(బ్రమరి+పాఱు) చుట్టు తిరిగి వచ్చు.

* 7-275 బ్రహ్మణి=ఇచట 'ఆది బ్రహ్మణి' అని ఈ పదము సమాసఘటితమై యున్నది. ఆది దైవము అని అర్థము. 'బ్రహ్మన్' అను నపుంసక పదమే స్త్రీత్వ వివక్షలో 'ఋన్నేభ్యో ఙీప్' అను సూత్రముచే ఙీబంతము చేయఁబడినది. మూలమునందు—'బ్రహ్మాణీంద్రాణి రుద్రాణి' అని ఉన్నది.

* 5-194 బ్రహ్మభూయము = బ్రహ్మత్వము—'భువో భావే.' క్యప్.

5-237 బ్రాఁతి = లెక్క, గొప్ప. ప్రేమ. 'నాకు నొక్క బ్రాఁతే సురలోక వందిత మదిం గవచంబును గుండలంబులున్.' అర ౭. 'పగలు శెలతోఁటనీడలు బ్రాఁతియయ్యె' నృసిం-3

* 1- 34 బ్రుసి = అనుష్ఠానపరులు జపము తపము చేసికొనుటకు వీలుగా కూర్చిన చదరు.

* 3 53 భద్ర = మంగళము.

1- 8 భద్రజాతి=బ్రాహ్మణ జన్మము. ఒకానొక ఏనుఁగుజాతి. మనుష్యులందును జంతువులందును బ్రాహ్మణుఁడును ఏనుఁగును ఒరులకు మంగళము(భం దేర్నలోపః రన్) చేకూర్చును గాన, నన్నయకును కుంజరమునకును రెండర్థములందను సమాన విశేషణము.

*10-249 భస్మసాత్ కృతములు = సంపూర్ణముగా భస్మీకరింపఁబడినవి—'విభాషాసాతి కార్త్స్న్యే' భస్మసాత్ కృత = సంపూర్ణముగా బూడిదయగు. భస్మీకృతమగు. -'ఐత్ నేన్ సాతిక్యార్ హాచూభా.'

* 3- 6 భాగధేయము = భాగ్యము.—భాగ రూప నామభ్యో ధేయః' అను వార్తికముచే ధేయ ప్రత్యయము.

1- 14 భాజనము = పాత్రము

* 6- 28 భిదురము = వజ్రము

9- 97 భుగ్నము = క్రిందికి వంగినది—'జీ దితశ్చ'

* 9- 56 భూతయుక్తము = పంచభూతములతో ఘటితము.

*10-311 భ్రమరక = ముంగురులు

* 6-178 మండలాగ్రము = ఖడ్గము, కత్తి

3- 88 మందల విడుచు = ప్రాణములతో విడిచి పుచ్చు. (మనుదల+విడుచు)

5- 11 మందారువు = ఆరె చెట్టు ధాతకి.

8- 18 మచ్చరించు = ద్వేషించు. వా. పోలు. లక్ష్యార్థము

* - 83 మచ్చిగ = మచ్చిక.

* 6-161 మజ్జ = ఎముకలయందలి స్నేహ ద్రవ్యము.

- 13 మడిసంది — చంక

6- 5 మడువులు=కొలఁకులు. మడుఁగులు. రూ.

3- 10 మదిమది = నెమ్మది. ఇచట ఈ యర్థము పొసఁగదుగాన 'మతిమతి' అను పాఠము క్రింద ఈయఁబడెను.

8- 56 మతము = అభిప్రాయము

1- 8 మద = విద్యాగర్వమ ప్రమద ములు అని శ్లేష.

4-154 మదురువు = పొగరు. పత్తు.—'నృసిం-2-4-

8-185 మాధ్యందిన కాలము=(మధ్యాహ్న వాచియగు మధ్యందిన శబ్దము 'ఉత్సాదులలో' కలదు. 'ఉత్సాదిభ్యోఽఞ్' అని 'అఞ్' చేయఁగా — 'మాధ్యందిన' అని అగును. ('మధ్యశబ్దస్య మధ్యందినా దేశో భవార్థ ప్రత్యయశ్చస్యాత్' అని న్యాసకారుడు) మట్టమధ్యాహ్నపు కాలము.

* 5-191 మధ్యరాత్రము = నడిరేయి. ('—అహస్సర్వైకదేశ సంఖ్యాత పుణ్యాచ్చ రాత్రేః' అని అచ్.)

* 5-158 మధ్యేరాత్రము = నడిరేయి. ('—పారేమధ్యే షష్ఠ్యా వా')

* 8- 31 మధుపర్కము=పెరుఁగుతో కలిపిన తేనె.

* 1- 34 మయ = (బ్రహ్మక్షత్రమయ) బ్రహ్మక్షత్ర ప్రచురమయిన-'తత్ ప్రకృత వచనే మయట్' చూ. ఉ 8-102 ఇచట 'మయ' పాఠము ఆలోచింప దగినది.

1-100 మరగు = అలవాటుపడు

1-137 మరిగించి = ఆశపడునటులు లేక అలవాటుపడునటులు చేసి

3-109 మరుభూములు = పీఠభూములు.

* 8- 32 మఱుఁగు = దుఃఖించు

* 8- 96 మలఁగితిరుగు = ఎవరికిని అందకుండ తప్పించుకొని తప్పించుకొన్నవారి చుట్టునే తిరుగు.

7-156 మల్లడిగొను = పెనఁగొను. పరితపించు.

6-136 మల్లచఱచు = చే దండలపై నప్పళించు.

* 8-273 మసఁగు = విజృంభించు.

*10-102 మసరుకవియు = ఆవేశముఁ గొను

8-117 మసి = మకిల

5-143 మసు=పెరుఁగు మీఁది మీఁగడ
9- 61 మహామాత్రుఁడు = మావటి వారిపై దొర.
* 1- 47 మహీమంతము = నేల కలది.
* 1- 48 మహీయస్ = మిగుల గొప్ప. లేక మిగుల ఎత్తు.
5-120 మాఁగు = మాలిన్యము.
* 8- 42 మాంసల = బలసిన (ఇది సిద్ధాదుల లోనిది. లచ్)
* 8- 37 మానుషము = ఇచట మనుష్యశక్తి అను అర్థము ప్రకరణాయాతము.
1- 87 'మా రుద' = ఏడువకుండుపు గాక (ఇది సంస్కృతము)
1- 4 మాఱట = ప్రతి
9- 0 మాలకరి వాడ = పూ . అమ్మువారు ఉండు పేట.
* - 36 మావులు = గుఱ్ఱములు
* 8- 89 మిక్కిలికంటి వేల్పు = ముక్కంటి, శివుఁడు
1-108 మిడుకమిడుకన్ = (జీవము పోవు నటులు) కసపిస (త్రొక్కి) చూ- శాం ౨-౨౪౬, 3-3౬౭
5- మిడుచు = నేయి మొ ద్రవద్రవ్యము బొట్టుబొట్టుగా విడుచు.
* 1-134 మి' మింతు డు = అలసిన వాఁడు.
* 5-160 ముండిత = తలగొఱిగించుకొను వ్రతము కల సన్యాసులు (ముండకోపనిషత్తు చూ)
5- 13 ముకుబంతులు = ముసురులు పట్టి మిగుల చలువచేసినపుడు ఆవులకు ముకుఁజెఱమలందు వెండ్రుకలంటించిన బంతులవలె లేచు కుఱుపులు.
* 1 ము (నుఁ) గు = ముడుఁగు + ముడుగు.
*10- 97 ముట్టక = తొంగరగాఁ జరువక.
* 6- 02 ముచ్చిరి = (వి. ణ) శోకమునొందిన (వాఁడు)
* 5 ముట్టడము = ముట్టడించుట గూ. ముట్టణము ముట్టడువు.

6- ముట్లు = పరికరము. 'పనిముట్లు, కొఱముట్లు'
* 3- ముడింగిపడు = చేష్టలుఁడుగు.
* - ముత్తవ్వలు = ముది+ అవ్వలు.
* 6-117 ముదలించు = ఊరొల్కును. అడుగు
*10- 97 మునుకొనిపోవక = ర్థము కాక మునుపే ముందు చరువఁబోక.
* 4- 14 మునుము = సేనాముఖము
* 9- మునుము = (విణ) తఱచు
7-198 } మునుముట్టి = సంపూర్ణముగా,
* 1-169 } సాంగోపాంగముగా. అరణ్య. 7-115. చూ.
4-174 మురియఁజేయు = విఱుగఁగొట్టు 'మురియించు' 8-112 చూ.' సుర కుంజరముల కొమ్ములు మురిసెన్' నృసిం ౪-౪౮
* 4-252 మురియలు = ముక్కలు
5-143 ములువెలుగులు = దొడ్లకు ఆవరణముగా ఏర్పఱచిన ముండ్లకంచెలు.
8- 58 మువ్వంటు = మూఁడు+అంటు = నెలకు లోపలి మూఁడు పురుడులు.
* 4-251 మువ్వంటులనాఁడు = నెలపురిటి లోపల.
* 9-173 ముస్తాకందము = తుంగగడ్డ
* 6-236 మూదలించు = నిరూపించు
* 4-150 మూఁపుటఱక- చూ. మోపుటఱక.
9- 72 మూరిఁబోవు = తన్మయతఁజెందు, ఆనందము పొందు.
* 4- 45 మూరిఁబోవు = విజృంభించు
* 3-194 మూర్తులు = శరీరములు
6- 22 మెట్టింపు = (ఇచట 'నెట్టింపు' అని గాని 'మెడ్డింపు అనిగాని పాఠమేమో అరయఁదగినది.
8- 70 మెటు=పావకొళ్లు- 'తరములు' చూ.
* 8- 68 మెత్తన-(ఎగసి) = తేలికగా (ఆకసములో లేచి)
5-143 మెత్తన-కనుగొని=శాంతి వాత్సల్యాదులతోఁ(జూచి) 'మెత్తన పెటికి.' అరణ్య ౨-౧3౫. ఇత్యాదులందు 'నొప్పిపెట్టకుండ లాగి' అని యిట్లు

ప్రకరణానుగుణముగా ఊహించునది. మెదళుబు = మెదగుబు. రూ. మస్తిష్కము

5-143 మెదుక = మైల. మురికి. పిసక. 'తల మెతక పట్టింది' అని వ్యవహారము

* 8-109 మెయిమెయి=మయిమయి, మైమై మైమయి రూ. అనాయాసముగా.

7- 3 మెయివడి = మైవడి, మయివడి రూ. అనుకూల్యము. అనుకూలము 'ఆలమంద లెటుపోయిన బలుఁ డటు పోయెను.' చూ-నృసింహ-3- 4, 5 7)

1-131 మేకొను = మెయికొను రూ. సమ్మతించు (మేకొనవు = సమ్మతింపవు)

* 5-116 మేచక = (నల్లని.) ఇచట కృష్ణపక్షము అని అర్థము

9- 13 మేటిల్లఁగ = మేటి కాఁగా, ఎక్కువ కాఁగా (మేటి = స్వామి, శ్రేష్ఠము)

*10-243 మేదావిబొట్టు = ఔపాసనాగ్ని నుండి తీసిన భస్మపు బొట్టు.

8- 40 మైద = మత్తు

6-136 మొగతప్పు = మొగము వెనుకకు తప్పు. విముఖమగు, పిరు తివియు.

8-205 మొగపడక = కనఁబడక

6-110 మొగవడములు = మొగ + వడములు = ఏనుఁగుమీఁదఁ గప్పెడు నల్లకంబళి.

* 4-225 మొగసాల=నగరి తలవాఁకిటిచావడి

7-116 మొగిలు విరి యెండ = మబ్బు విడిచిన యెండ

క. 'మొగిలు విరియెండ వేఁడిమి
నిగుడ శుకశ్రేణి పసరు నింగిన్ నిండన్
బెగడెఁ బ్రజ హారితవాజుల
గగనమణి స్యందనంబు గదిసెనె యనుచున్.
ఆము-౪-౧౬౯

5-143 మొదుక = మొద్దు, దళసరి, కఱకు

6-165 మొదుకని అఱచేయి = (మొదకకు విశేషణరూపము)

* 7- 20 మొర్సు=మొరము, మొరుము. రూ. శర్కర = ఆకాశము మొరపవాన (= గులకరాలవాన) కురిసినట్లు రిపు రివ్వనఁబోవు శక్తులును శూలములును ప్రయోగించి. చూ. ద్రోణ-3-36-'మొరపవాన'

9-175 మొఱకడములు = మొఱకు చేయు పాడుపసులు. దౌష్ట్యము.

1-192 మోచిన = ఇరువుర నాసాపుటంబులు మోచిన నాసత్యులు పుట్టిరి= ఒండొకటి తాఁకఁగా. మోయఁగా, భారము వహింపఁగా.
'ఆ ఇతనిఁ జూచి మీకు నెంత మోహము గలదంతకంటె మాకు నధికమైన మోహరసము మూరి మోచియున్నది-' విష్ణు-పు-2-ఆ.

* 7-237 మొలచు = (బింకంబులు మొలచు) పోయినబింకము మరల నంకురించు.

* 5- 77 మోఘము = విఫలము

*10-332 మోడి = అనాదరము

5-142 మోపించుకొని = మోయించుకొని

5- 34
* 4-161 } మోపు = భారము అధికము.

* 4-150 మోపుటఱక = మోపైన మూఁపు.

6-165 మోర = ఎద్దుముట్టె

* 1-104 మోహరము = మొగ్గరము - వ్యూహము.

4- 55 మ్రక్కించు = మక్కించు - చంపు.

* 2-118 మ్రగ్గంబడు = (పశు - స్వార్థమున) =అడఁగు మగ్గంబడక. శ. ర. పా.

* 3- 93 మ్రగ్గించు = కూల్చు

1- 16 మ్రగ్గు = తేజోహీనమగు.

* 4- 83 మ్రానుపడు = స్తంభించు.

* 7-132 మ్రుచ్చిలికొని = దొంగిలించి.

* 1-174 మ్రొక్కించు = మ్రొక్కఁజేయు

* 1-142 మ్రోకరిల్లు = మోకరించు

* 1-140 మ్రోఁకాలు = మోఁకాలు

* 2- 86 మ్రోఁకు = మోకు

4-175 } ప్రోడు = మొరడు, మోడు=స్థా
* 9-188 } ణువు, కొమ్మలుపోయినచెట్టు
* 4-243 ప్రోయు = (శబ్దరూపమున) వ్యాపించు.
* 5-189 యంత్రించు = నియమించు
* 3-128 రంతుకాండ్రు — క్రీడాపరులు.
5-151 రక్కస = రక్కసి (జై. 5-137)
7-164 రక్షించుకోలు = రక్షించుకొనుట.
9-108 రజ్జ = ఆత్మస్తుతిచేయు రజన = రజ్జ+అక్ = ప్రేలంగానే
* 5- 82 రాక (అవ్య) = వచ్చుటమాని
6- 74 రాగిల్లు = రజిల్లు, సంతసిల్లు.
* 2- 83 రాచసిరి = రాజ్యసంపద
* 7- 92 రాబికొను (కొను స్వార్థమున) ఒరసికొను
7- 89 రాని = శక్యముకాని వలనుపడని (వచ్చు=శక్యమగు, వలనుపడు)
6- 35 రాయిడి = బాధ, ఉపద్రవము. ఇక్కడ కలహము, వివాదము అని యేని.
5-194 రావిరేక=కిల్లలయాభరణవిశేషము.
* 9-563 రాసి = కలహించి.
7-115 రాసెను = ప్రతిఘటించెను.
* 1- 34 రుచించు = ప్రకాశించు
* 2- 27 రుచించె - ఇష్టమయ్యె
*10-298, 299 రువ్వము (సం. రూపమ్) తడవ, ఆవృత్తి.
1-103 రూపజె - నశించె, చెడె. పా. రూపేద
7-199 రూపింపక్=విమర్శించుటకు
* 7- 25 రూపు = ఆకారము
* 3- 96 రూపు=సౌందర్యము, చక్కఁదనము
8-193 రెట్టి = ద్విగుణము
5-171 రెట్టింపఁగాక్ = ఇనుమడింపఁగా
* 6-181 రేఁగెడు = అతిశయించెడు, వృద్ధి నొందెడు.
5- 44 రేఁగి - అతిశయించి, వృద్ధినొంది.
5- 92 రేఁచి = పురికొల్పు, ప్రేరేపించు
5-256 రేఁచి = చెదరఁగొట్టి.

9- 77 రేఁచెదు = కోపింపఁజేసెదు
5-143 రేణము=చిక్కిలి చిన్నదూడపేడ
* 1- 13 రేప = మఱుసటిదినమే
8-175 రేయింటనుండియుఁక్ = రాత్రినుండియు, నిసినుండియు
5-203 రేపు = ప్రాతఃకలము.
* 1- 43 రేవు=జలావతారము, నదులలో దిగి పోవుట కనువగు దారి.
7-152 రొంపి = బురద, పంకము (అడుసు)
* 2- 63 రొప్పు=(పులి) గాండ్రుమను
* 1-103 రోఁకటఁక్. (సం. గోకిలః) మసల మసెడు నాయుధము
8- 44 ఱంకె = ఎద్దు మొదలైనవి చేయు ధ్వని
8- 44 ఱాపుఁదనము (ఱాపు-స్వార్థమున) రాయిడి, ఘర్షణము
1-180 లంకించు = అవమానించు
* 2- 74 లలి = ఉత్సాహము.
* 2- 63 లాగు = లావు, బలము, చేవ.
* 7-262 లాయు = విజృంభించు, ఉద్రేకించు ఉ. హరి. 3 ఆ. వ లాసియుం బ్రేసియు.. జై. భా. 7-166 క. లాసియు బొడిచియు.
* 6-213 లావు = లాగు - సాహసము.
* 6-191 లావుసేయు = బలము చూపు.
* 5-110 లెస్స విణ శ్రేష్ఠము, ఉత్తమము.
* 8-255 లెస్సవాఁడు - యోగ్యుఁడు.
* 2-175 లేబరము = విణ. దీనము.
1- 30 లొచ్చు = కొఱతయైనది, తక్కువైనది.
6-141 లోఁగిటిలోనికిక్ - లోఁగిలి=గృహము, ఇల్లు - (లోను+కలువు) రూ. లోఁగిటి. ఉ. హరి. 1-64.
* 8- 24 లోఁతురు-(లోఁచు+దురు) లోఁగు ప్రే.=లోఁగఁజేయు, వశపఱచుకొను.
* 5-217 లోకడుపు = (లోపల+కడుపు) కడుపులోపలి భాగము.
* 2-139 లోను = లోపల, అంతర్భాగము, మధ్యము
* 1- 40 లోనుగ = ఆదిగా, మొదలుగా.

1- 74 }
8- 44 } వంక = వైపు, దిక్కు

* 6-135 వంగడంబులు=సంబంధములు, సంబంధులు

7-178 వంజు=పిడపలి గంట. పంజే పా. = గొడుగులోపల శలాకల కాసరాగా నేర్పఱచిన కమ్ములు, అనియర్థము.

9-157 వందినఁ - వందు = వివర్ణమగు, వెలవెలబాఱు.

* 6- 97 వక్రింపక - వక్రించు = ప్రతిఘటించు మాఱొక్కను

10-182 వట్రపడక - వట్రము+పడక=తఱుగక.

* 1-106 వట్రించు = తిరుగు, పరాఙ్ముఖమగు

* 6- 55 వట్రిలు = ప్రవర్తిల్లు

6-180 వట్రువ = గుండ్రము, వర్తులము

* 9-244 వడ=వేఁడిమి, పరితాపము.

8-184 వడఁకు=వణఁకు=కంపము

7-164 వడగండ్లున్, ఏ. వ వడగల్లు (వడఁకు+కల్లు)=వర్షోపలము, వానఱాయి

* 9- 10 వడదాఁకు (వడ+తాఁకు) = నిప్పుగాలి సోఁకు

6- 88 వడిగొనన్ = వేగము కలుగఁగా, త్వరపడఁగా.

*10-243 వడుగు (సం. వటుః) = బ్రహ్మచారి

7-167 వని = చెట్లసమూహము - ('వది' అని సూ. ని. పా. 'వల' అని శ. ర. పా.). వద = పల్లము లేక ముండ్లు లోనను వానిచేఁ గప్పబడిన పల్లము'

* 9-247 వపువు = శరీరము, ఒడలు

* 4-232 వరియించు = పరిగ్రహించు.

5-242 వఱువాత - ప్రభాతము, ప్రాతఃకాలము.

1- 94 వరుస = క్రమము.

